**ప్రజల మాట ప్రగతి బాట**

**ఎల్లారెడ్డి నియోజకవర్గం**

# బీఆర్ఎస్‌లోకి జోరుగా చేరికలు



బీఆర్ఎస్‌లో చేరిన యాచారం గ్రామ కాంగ్రెస్, బీజేపీ నాయకులు, కార్యకర్తలు

సదాశివనగర్, నవంబర్ 7: మండలంలోని యాచారం గ్రామానికి చెందిన 200 మంది కాంగ్రెస్, బీజేపీ నాయకులు, కార్యకర్తలు బీఆర్ఎస్ రాష్ట్ర గిరిజన నాయకుడు శ్రీనివాస్ నాయక్ ఆధ్వర్యంలో గులాబీ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ నాయక్ మాట్లాడుతూ.. ఎమ్మెల్యే సురేందర్ యాచారం గ్రామ పంచాయతీ పరిధిలోని ఐదు తండాలను కొత్తగా గ్రామ పంచాయతీలుగా ఏర్పాటు చేయించారని తెలిపారు. బీఆర్ఎస్ ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధిని చూసి పార్టీలో చేరినట్లు చెప్పారు. మండల నాయకులు సురేందర్ రాథోడ్, శంకర్ నాయక్, జడ్పీటీసీ నర్సింహులు, భూంరెడ్డి, గైని రమేశ్, దొడ్ల నరేందర్ రావు, పబ్బ సంజీవ్, శివాపాటిల్, కార్తీక్‌గౌడ్, పరమేశ్, ఉమ్మడి యాచారం గ్రామ పంచాయతీ పరిధిలోని గిరిజన నాయకులు పాల్గొన్నారు.

# రాష్ట్రంలో మరోసారి బీఆర్ఎస్ ప్రభుత్వమే..

- ప్రతిపక్షాల కల్లబొల్లి మాటలను ప్రజలు నమ్మరు
- సీఎం రాకతో ఇక్కడి ప్రాంతం ఎంతో అభివృద్ధి చెందుతుంది
- ఎల్లారెడ్డి ఎమ్మెల్యే జాజాల సురేందర్

ఎల్లారెడ్డి, నవంబర్ 7: రాష్ట్ర ప్రజలు ప్రతిపక్ష నాయకుల కల్లబొల్లి మాటలను నమ్మే స్థితిలో లేరని, మరోసారి బీఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పడుతుందని ఎల్లారెడ్డి ఎమ్మెల్యే సురేందర్ అన్నారు. ముచ్చటగా మూడో సారి ముఖ్యమంత్రిగా కేసీఆర్ బాధ్యతలు చేపడుతారని ధీమా వ్యక్తంచేశారు. నాగిరెడ్డిపేట మండలానికి చెందిన పలువురు ఇతర పార్టీల నాయకులు, కార్యకర్తలు మంగళవారం బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వారితో మాట్లాడారు. రాష్ట్రాన్ని సాధించిపెట్టిన కేసీఆర్‌ను కాదని ఇతరులకు ఓట్లు వేసేంత అమాయకులు ప్రజలు కాదన్నారు. ప్రతిపక్షాలకు బుద్ధి వచ్చేలా ఎన్నికల ఫలితాలు ఉంటాయని జోస్యం చెప్పారు. కామారెడ్డి నుంచి కేసీఆర్ పోటీ చేస్తుండడంతో ఇక్కడ ప్రాం తం వచ్చే ఐదేండ్లలో ఎంతో అభివృద్ధి చెందుతుందన్నారు. ఎల్లారెడ్డి నియోజక వర్గానికి ఆనుకొని ఉన్న కామారెడ్డి ప్రాంతంలో నెలకొల్పే పరిశ్రమలతో యువకులకు ఎన్నో ఉద్యోగ అవకాశాలు లభిస్తాయని వివరించారు. 22రోజులు కష్టపడి పని చేసే ప్రతి కార్యకర్తకూ ఐదు సంవత్సరాలపాటు తాను అండగా ఉంటానని ఆయన అన్నా రు. కార్యక్రమంలో నాగిరెడ్డిపేట జడ్పీటీసీ మనోహర్‌రెడ్డి, నాయకులు సిద్ధ య్య, కిరణ్, సుధాకర్ తదతరులు పాల్గొన్నారు.



కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడుతున్న ఎమ్మెల్యే జాజాల సురేందర్



అడ్విలింగాల్ గ్రామంలో ప్రచారం నిర్వహిస్తున్న బీఆర్ఎస్ నాయకులు



క్రిష్ణాజివాడిలో..

# స్థానికంగా ఉండే జాజాలనే గెలిపించాలి

**గ్రామాల్లో బీఆర్ఎస్ శ్రేణుల విస్తృత ప్రచారం**

ఎల్లారెడ్డి రూరల్/ సదాశివనగర్/ తాడ్వాయి, నవంబర్ 7: స్థానికంగా ఉంటూ.. ప్రజల కష్టాలు తొలగించే నాయకునికే ఓట్లు వేయాలని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు దివిటి రమేశ్, నాయకుడు నల్లమడుగు షరీఫ్ అన్నారు. లింగంపేట మండలంలోని పోల్కంపేట్, పోల్కంపేట్ తండా, కన్నాపూర్, కన్నాపూర్ తండా గ్రామాల్లో బీఆర్ఎస్ నాయకులతో కలిసి వారు ఇంటింటికీ తిరుగుతూ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. మాజీ ఎంపీపీ ముదాం సాయిలు, మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ నరహరి, మైనారిటీ విభాగం మండల అధ్యక్షుడు యూసుఫ్, రామెడె సిద్ధారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఎల్లారెడ్డి మండలంలోని అడ్విలింగాల్, అడ్విలింగాల్ తండా, కొక్కొండ గ్రామాల్లో స్థానిక నాయకులతో కలిసి బల్దియా చైర్మన్ కుడుముల సత్యనారాయణ ఇంటింటికీ తిరుగుతూ ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. తెలంగాణలో బీఆర్ఎస్ అధికారంలోకి రాగానే 5లక్షలతో కేసీఆర్ బీమా సౌకర్యం కల్పిస్తుందని తెలిపారు. కార్యక్రమంలో జడ్పీటీసీ ఊషాగౌడ్, పార్టీ మండల అధ్యక్షుడు జలంధర్ రెడ్డి, ఎల్లారెడ్డి, వెల్లుట్ల సొసైటీల అధ్యక్షులు ఏగుల నర్సింహులు, పటేల్ సాయిలు, నాయకులు ప్యాలాల రాములు, హనుమంత్‌రెడ్డి, బబ్లూ, గంజి లక్ష్మీనారాయణ, పాల్దె నారాయణ, అంజాగౌడ్ పాల్గొన్నారు.

సదాశివనగర్ మండలంలోని అడ్లూర్ ఎల్లారెడ్డి, యాచారం, కల్వరాల్, ధర్మారావుపేట్, ఉత్తునూర్, లింగంపల్లి, జనగామ, అమర్లబండ గ్రామా ల్లో బీఆర్ఎస్ నాయకులు ఇం టింటికీ తిరుగుతూ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కల్వరాల్‌లో మైనార్టీ విభాగం మండల అధ్యక్షుడు దస్తగిరి ఆధ్వర్యంలో ఓట్లు అభ్యర్థించారు. యాచారంలో గిరిజన నాయకుడు సురేందర్ రాథోడ్ ఆధ్వర్యంలో సేవాలాల్ మహరాజ్ ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్లు సాదిక్ అలీ, ఆకుల సిద్ధిరాములు, విండో చైర్మన్ మర్రి సదాశివరెడ్డి, ఎంపీటీసీ ఎడ్ల రేణుకా నర్సింహులు, బాల్‌రాజు, బీఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు ఆస మహేశ్, మండల నాయకుడు కుమ్మరి రాజయ్య పాల్గొన్నారు.

సురేందర్‌ను గెలిపించాలని కోరుతూ సదాశివనగర్ ఉపసర్పంచ్ వంకాయల రవి ఎడ్ల బండిపై సదాశివనగర్, ధర్మారావుపేట్, అమర్లబండ గ్రామాల్లో ప్రచారం నిర్వహించారు. అమర్లబండలో ఎడ్ల బండికి సర్పంచ్ కొత్తూరి లతా రాజేశ్వర్యంలో స్వాగతం పలికారు. ఎడ్ల బండిపై ప్రచారం చేస్తున్న రవిని గ్రామస్తులు అభినందించారు.



అమర్లబండలో ఎడ్లబండికి స్వాగతం పలుకుతున్న సర్పంచ్, గ్రామస్తులు

తాడ్వాయి మండలంలోని క్రిష్ణాజివాడి, కరడ్‌పల్లి గ్రామాల్లో బీఆర్ఎస్ నాయకులు ఇంటింటికీ తిరుగుతూ జాజాల సురేందర్‌ను మరోసారి అధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. ప్రచారంలో రైతుబంధు సమితి మండల అధ్యక్షుడు రాంరెడ్డి, కార్యదర్శి గోపాల్‌రావు, నాయకులు రాజిరెడ్డి, భూషణం, నారాయణరావు, బాల్ చంద్రం తదితరులు పాల్గొన్నారు.

**ఎమ్మెల్యే సురేందర్‌కు మద్దతు..**

సదాశివనగర్, నవంబర్ 7: బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి జాజాల సురేందర్‌కు తాము పూర్తి మద్దతు ప్రకటిస్తున్నట్లు అడ్లూర్ ఎల్లారెడ్డి నాయీ బ్రాహ్మణ సంఘం ప్రతినిధులు తెలిపారు. బీఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు ఆస మహేశ్, మండల నాయకుడు రంగ మోహన్ ఆధ్వర్యంలో మంగళవారం బీఆర్ఎస్ కర పత్రాలను పంపిణీ చేశారు. సురేందర్‌కు తమ పూర్తి మద్దతు ఉంటుందని తెలిపారు. కార్యక్రమంలో నాయీ బ్రాహ్మణ సేవా సంఘం ప్రతినిధులు చాటపురం రాజేశ్వర్, మంగలి నర్సింహులు, బాల్‌కిషన్, స్వామి, నర్సింహులు, నవీన్, బాలు, వేణు, నరేశ్, లింబయ్యగారి శ్రీనివాస్‌రెడ్డి పాల్గొన్నారు.

# 'రైతులను మోసం చేసిన కాంగ్రెస్ అభ్యర్థికి గుణపాఠం చెప్తాం'

సదాశివనగర్, నవంబర్ 7: ఉమ్మడి యాచారం పరిధిలోని ఐదు గ్రామ పంచాయతీలకు చెందిన పోడు భూముల పట్టాలను రాష్ట్ర ప్రభుత్వం అందించి ఆదరిస్తే కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మదన్‌మోహన్ కావాలని కొంతమంది రైతులను రెచ్చగొట్టి హైకోర్టులో కేసులు వేయించడంతో వారికి పట్టాలు రాలేదని బీఆర్ఎస్ మండల గిరిజన నాయకుడు సురేందర్ రాథోడ్, రాష్ట్ర నాయకుడు శ్రీనివాస్ నాయక్ అన్నారు. మండలంలోని ఉమ్మడి యాచారం గ్రామాల రైతులతో మంగళవారం సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. పోడు భూముల రైతులకు రాష్ట్ర ప్రభుత్వం పట్టాలు అందించామని ప్రకటించినా.. తాను ప్రభుత్వం కన్నా ముందుగానే పట్టాలను అందిస్తానని నమ్మబలికి 15, 48 సర్వే నంబర్ గల భూములకు చెందిన రైతులను మోసం చేసి హైకోర్టులో కేసులు వేయడంతో.. రాష్ట్ర ప్రభుత్వం అందించిన పోడు పట్టాల్లో సర్వే నంబర్ 15,48 భూములకు పట్టాలు ఇవ్వలేదన్నారు. రైతులు దరఖాస్తు చేస్తే హైకోర్టులో కేసు ఉండడంతో పట్టాలు ఇవ్వలేమని అధికారులు తేల్చిచెప్పినట్లు గుర్తుచేశారు. మదన్ మోహన్ మాటలు విని రైతులు మోసపోయినట్లు తెలిపారు. గిరిజన రైతులను మోసం చేసి మదన్ మోహన్ ఏ ముఖం పెట్టుకొని ఓట్లు కోసం వస్తారని అన్నారు. యాచారం తండాలో కాంగ్రెస్ అభ్యర్థి మదన్ మోహన్ ప్రచారాన్ని అడ్డుకుంటామన్నారు. పోడు పట్టాలు ఇచ్చిన బీఆర్ఎస్ అభ్యర్థి సురేందర్‌ను భారీ మెజార్టీతో గెలిపిస్తామన్నారు. కార్యక్రమంలో రైతుబంధు సమితి మండల మాజీ అధ్యక్షుడు శంకర్ నాయక్, జడ్పీటీసీ నర్సింహులు, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు మహేందర్ రెడ్డి, లచ్చిరాం నాయక్, మోహన్ నాయక్, భాగ్యనాయక్, రమేశ్ నాయక్, ఉమ్మడి యాచారం తండాలకు చెందిన గిరిజన రైతులు పాల్గొన్నారు.

## ఎల్లారెడ్డిలో మరో నామినేషన్ దాఖలు

ఎల్లారెడ్డి రూరల్, నవంబర్ 7: ఎల్లారెడ్డి అసెంబ్లీ నియోజకవర్గ స్థానానికి స్వతంత్ర్య అభ్యర్థిగా మోడెగామ మహేశ్ మంగళవారం నామినేషన్ దాఖలు చేశారు. ఎల్లారెడ్డి రిటర్నింగ్ అధికారి మన్నె ప్రభాకర్‌కు ఆయన తన నామినేషన్ సెట్‌ను అందజేశారు. కాగా ఎల్లారెడ్డి నియోజకవర్గానికి ఇప్పటివరకు రెండు నామినేషన్లు దాఖలు అయ్యాయని ఎన్నికల రిటర్నింగ్ అధికారి తెలిపారు. నామినేషన్లు దాఖలు చేయడానికి మరో మూడు రోజుల వరకు గడువు ఉన్నదన్నారు. ప్రధాన పార్టీల నాయకులెవరూ ఇంతవరకు తమ నామినేషన్లను వేయలేదు.

## ఎర్రాపహాడ్ పీహెచ్‌సీలో 'ఆరోగ్య మహిళ'



పరీక్షలు నిర్వహిస్తున్న వైద్యాధికారిణి అంజుమన్ నజీరా

తాడ్వాయి, నవంబర్ 7: మండలంలోని ఎర్రాపహాడ్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మంగళవారం 'ఆరోగ్య మహిళ' కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా 65 మంది మహిళలకు పలు రకాల పరీక్షలు నిర్వహించినట్లు వైద్యాధికారిణి అంజుమన్ నజీరా తెలిపారు. వారిలో ఐదుగురు పలు రకాల వ్యాధులతో బాధపడుతున్నట్లు గుర్తించామన్నారు. వారికి మందులు అందజేశామని, మెరుగైన వైద్యం కోసం కామారెడ్డి ప్రభుత్వ దవాఖానకు వెళ్లాలని సూచించినట్లు తెలిపారు. మహిళల ఆరోగ్యమే ప్రధాన లక్ష్యంగా ప్రభుత్వ దవాఖానల్లో ఆరోగ్య మహిళలో భాగంగా ఎనిమిది రకాల వైద్య పరీక్షలు చేస్తున్నట్లు తెలిపారు. మహిళలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

## గెస్ట్ ఫ్యాకల్టీ పోస్టులకు దరఖాస్తుల ఆహ్వానం

ఎల్లారెడ్డి రూరల్, నవంబర్ 7: ఎల్లారెడ్డి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఖాళీగా ఉన్న అతిథి అధ్యాపక పోస్టులకు దరఖాస్తు చేసుకోవాలని ప్రిన్సిపాల్ ప్రవీణ్‌కుమార్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. పీజీలో 55శాతం మార్కులు ఉన్నవారు ఈ పోస్టులకు అర్హులని, నెట్, సెట్, పీహెచ్‌డీ ఉన్న వారికి ప్రాధాన్యత ఉంటుందని పేర్కొన్నారు. ఎకనామిక్స్-1, కంప్యూటర్ సైన్స్, అప్లికేషన్స్-1 పోస్టు ఖాళీ ఉన్నదని, ఆసక్తి ఉన్న అభ్యర్థులు విద్యార్హత సర్టిఫికెట్లు జతచేసి దరఖాస్తు ఫారాలను కళాశాల కార్యాలయంలో 9వ తేదీ గురువారం మధ్యాహ్నం 3 గంటల వరకు అందజేయాలని ఆయన సూచించారు.

## కొనుగోలు కేంద్రం ప్రారంభం



కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఐకేపీ డీపీఎం

గాంధారి, నవంబర్ 7: మండలంలోని వండ్రికల్ గ్రామంలో కామారెడ్డి ఫార్మర్ ప్రొడ్యూసర్ కంపెనీ లిమిటెడ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఐకేపీ డీపీఎం రమేశ్‌బాబు, ప్రొడ్యూసర్ కంపెనీ ప్రతినిధి రాజుతో కలిసి మంగళవారం ప్రారంభించారు. కార్యక్రమంలో గ్రామస్తులు మధుసూదన్‌రెడ్డి, రవి, మల్లేశం, ఎల్లం, శోరి ముత్యం, గోపాల్, ఈనయ్య, అనిల్, ప్రసాద్, బాబూరావు తదితరులు పాల్గొన్నారు.